RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

మంగళవారం 22 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 377 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



## యూపీఐ ఛార్జీలు వద్దు

- కేంద్రానికి మొబైల్ రిటైలర్ల విజ్ఞప్తి
- యూపీఐ చెల్లింపులపై ఛార్జీల నుంచి మినహాయింపు కోరిన రిటైలర్లు
- అతి తక్కువ లాభాలతో వ్యాపారం చేస్తున్నామని ఆవేదన
- 0.4 శాతం ఎండీఆర్ విధిస్తే వ్యాపార మనుగడకే ప్రమాదమని హెచ్చరిక
- ఇప్పటికే స్మార్ట్‌ఫోన్ల ధరలు భారీగా పెరిగాయని వెల్లడి
- ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రికి లేఖ రాసిన మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్

2

## రామ మందిరంలో భారీ కుంభకోణం

- 105 సార్లు విరాళాల చోరీ
- సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిర్ధారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం
- ఈ కేసులో ఇప్పటివరకు 8 మంది అరెస్ట్
- సెప్టెంబర్ 25 నాటికి ఛార్జిషీట్ దాఖలుకు ఏర్పాట్లు
- ట్రస్టు ఉన్నత పదవుల నుంచి చంపత్ రాయ్, అనిల్ మిశ్రా తొలగింపు

2



## పర్యటనల వల్ల ఆర్థిక సంబంధాలకు రాజకీయ ఊతం

- అక్టోబర్ 20 నుంచి భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలు
- గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూశ్ గోయల్
- దసరా పండగ నుంచి అమల్లోకి భారత్-కివీస్ ఎఫ్‌టీఏ అమల్లోకి వస్తుందని వెల్లడి
- ఈ డీల్ ఇరుదేశాల ఆర్థిక భాగస్వామ్యంలో మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం

2





## రాజకీయ జోక్యం.. పైరవీలకు తావులేదు

- ఇప్పటికే నిర్మాణం ప్రారంభిస్తే నిధుల మంజూరుకు ఆదేశం
- ఎల్3 కేటగిరీ ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఎల్3లో ఉన్నప్పటికీ ఇల్లు నిర్మాణం ప్రారంభిస్తే ప్రత్యేక అనుమతి
- రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన
- ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మిస్తామన్న మంత్రి పొంగులేటి
- గత ప్రభుత్వం పేదలను నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- నెల రోజుల్లో అన్నిచోట్లా పనులు మొదలని ప్రకటన

హైదరాబాద్

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని రాయదుర్గంలో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. మల్కంచెరువు వెనుక భాగంలో 2.85 ఎకరాల విస్తీర్ణంలో ఈ టవర్స్‌ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో - మిగతా 3లో

# సీఎం రేవంత్ రెడ్డి ఆఖరి అస్త్రం

- గులాబీ బాస్ కొత్తవ్యూహం ఏమిటి?
- ఎలాగైనా కేసీఆర్ నోరు తెరిపించాలి.. ఆయనతో వివరణ ఇప్పించాలనేదే రేవంత్ టార్గెట్
- అందుకోసం ఏ అవకాశాన్ని ఆయన వదులుకోవడం లేదంటున్నారు
- ఆ మాట కొస్తే కొత్త కొత్త పొలిటికల్ వెపన్స్‌ను బయటికి తీస్తూ కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నారు
- ఇప్పుడు ఆయన ఫాంహౌస్ ల్యాండ్స్‌లో దళితుల భూమి ఉందంటూ ఏకంగా విచారణకు ఆదేశించారు
- కాంగ్రెస్ ఎంపీలు కేసీఆర్ ఫాంహౌస్ పరిశీలనకు వెళ్లడం మరో రాజకీయ ఎత్తుగడ అన్న టాక్ నడుస్తోంది.
- ఓ వైపు ఫోన్ ట్యాపింగ్ కేసు.. ఇంకోవైపు విద్యుత్ కొనుగోళ్లపై విచారణ.. మరోవైపు కాళేశ్వరం దర్యాప్తు..



హైదరాబాద్

కేసీఆర్ సభకు వస్తారు. కానీ సీఎంగానే అసెంబ్లీలో అడుగు పెడుతారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పిన మాట ఇది. చిల్లర మాటలు మాట్లాడే వారి ముందుకొచ్చి తాను సభలో పాల్గొనాలా.? అంటూ గులాబీ బాస్ కూడా సభకు రాబోనని తేల్చి చెప్పేశారు. ఇన్నాళ్లు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని డిమాండ్లు చేసినా.. ఎన్ని ఎత్తులు వేసినా..ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించేందుకు చేసిన ప్రయత్నాలేవి ఫలించలేదు. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఆఖరి అస్త్రాన్ని బయటికి తీశారన్న ప్రచారం నడుస్తోంది. ఎలాగైనా కేసీఆర్ నోరు తెరిపించాలి.. ఆయనతో వివరణ ఇప్పించాలనేదే - మిగతా 3లో



## సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు షాక్

- పౌరసత్వం కేసులో దర్యాప్తునకు ఆదేశాలు
- పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే ఎన్నికల జాబితాలో సోనియా పేరు ఉందని ఆరోపణలు
- దీనిపై దర్యాప్తును తిరస్కరిస్తూ గతంలో మేజిస్ట్రియల్ కోర్టు ఆదేశాలు
- తాజాగా కొట్టివేస్తూ ఆదేశాలు

2



## డ్రోన్ల దాడికి రష్యా ప్రతీకారం.. జపోరిఝియాపై భీకర దాడులు

- రష్యాపై 1,000కి పైగా డ్రోన్లతో దాడి చేసిన ఉక్రెయిన్
- జపోరిఝియా నగరంపై ప్రతీకార దాడులు ప్రారంభించిన రష్యా
- నివాస భవనాలపై దాడులు జరుగుతున్నాయన్న జెలెన్‌స్కీ
- ఉక్రెయిన్ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిందన్న డొనాల్డ్ ట్రంప్
- న్యూయార్క్‌లో ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ అయ్యే అవకాశం

2

## తక్షణమే నిధులు విడుదల చేయండి

- రైతుల పట్ల మానవీయంగా వ్యవహరించాలి
- "ప్రభుత్వం విడుదల చేసిన డబ్బు భూములు కోల్పోయిన రైతులకు చేరాల్సింది
- ఏదైనా వాస్తవమైన కారణంతో చెల్లించడం సాధ్యం కాకపోతే, అందుకు గల కారణాన్ని స్పష్టంగా తెలియజేసి నిధులను తిరిగి ప్రభుత్వానికి పంపాలి
- అంతేగానీ, నెలల తరబడి ఖాతాల్లో నిరుపయోగంగా ఉంచడానికి వీల్లేదు"
- ప్రాధాన్య ప్రాజెక్టుల పనులు నిధుల కొరతతో ఆలస్యం కాకూడదన్న ఉద్దేశంతోనే ఈ మొత్తాన్ని నీటిపారుదల శాఖ సాధారణ బడ్జెట్‌కు అదనంగా సమకూరుస్తున్నాం
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్

భూసేకరణ, పునరావాసం-పునర్వ్యవస్థీకరణకు ఇప్పటికే విడుదల చేసిన రూ. 813 కోట్లను ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత రైతులకు అందించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం-పునర్వ్యవస్థీకరణ పనులు, పరిహారం చెల్లింపుల పురోగతిపై సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో మంత్రి - మిగతా 3లో



# సీఎస్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు



- 22ఏ నిషేధిత భూముల జాబితా అంశం
- సీఎస్‌కు నోటీసులు జారీ చేసిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ
- 22ఏ నిషేధిత భూముల జాబితా అంశంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ సీఎస్‌కు నోటీసులు జారీ
- ఈ అంశంలో తక్షణమే స్వతంత్ర విచారణ చేపట్టాలని ఆదేశించింది.
- తమ ఆదేశాల విషయంలో తీసుకున్న చర్యలపై 4 వారాల్లో నివేదిక ఇవ్వాలి
- 22ఏ అంశంపై హైదరాబాద్‌కు చెందిన ఓ న్యాయవాది ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఈమేరకు చర్యలు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల జాబితా అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుకు జాతీయ మానవ హక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై తక్షణమే స్వతంత్ర విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. తమ ఆదేశాల విషయంలో తీసుకున్న చర్యలపై 4 వారాల్లో రిపోర్టు ఇవ్వాలని స్పష్టం చేసింది. 22ఏ అంశంపై హైదరాబాద్‌కు చెందిన ఓ న్యాయవాది ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న కమిషన్ ఈమేరకు చర్యలు తీసుకుంది. 22ఏ నిషేధిత భూములతోపాటు ఇతర భూసంబంధిత సమస్యల పరిష్కారం దిశగా ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉన్నత - మిగతా 3లో



## మరో చైనా కారాదనే భారత్‌పై అమెరికా టార్గెట్!

- టారిఫ్‌లకు అసలు కారణం ఇదేనా?
- 1998లో పోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో భారత్‌పై అమెరికా ఆంక్షలు
- 2001 సెప్టెంబర్‌లో ఎత్తివేసిన నాటి జార్జ్ బుష్ ప్రభుత్వం

2



## రైతులకు నీళ్లివ్వమంటే అరెస్టులా?

- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్
- ఎండిపోతున్న పంటలకు నీళ్లివ్వాలని కోరిన రైతులను అరెస్ట్ చేశారన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం
- బీఆర్ఎస్ నేతలను అక్రమంగా నిర్బంధించారని ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డిది రాక్షస మనస్తత్వమంటూ తీవ్ర విమర్శ
- అరెస్ట్ చేసిన వారిని విడుదల చేసి, నీళ్లు ఇవ్వాలని డిమాండ్

3లో

2

మంగళవారం 22
సెప్టెంబర్ 2026

మహాన్ న్యూస్

# 2026పై రానున్న 30 నుంచి 40 రోజులు ప్రత్యేక దృష్టి సారించాలి

: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి అక్టోబర్ 25లోపు అన్ని ప్రక్రియలు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో భాగంగా రానున్న 30 రోజులు ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్--2026 కార్యక్రమంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, వీటి పరిష్కారాన్ని వేగవంతం చేయాలని సూచించారు. నోటీసులు జారీ చేయడంతో పాటు వాటిపై తదుపరి చర్యలు చేపట్టి దరఖాస్తులను ఎప్పటికప్పుడుపరిష్కరించాలని ఆదేశించారు. చివరి నిమిషం వరకు ఫారం-6, 7, 8 దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ముందుగానే పరిష్కరించాలని స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ప్రతి బీఎల్ఓకు నిర్దిష్ట లక్ష్యాలను కేటాయించి, వారి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అక్టోబర్ చివరి వారంలోగా అనామలీస్, ఇతర మ్యాపింగ్‌కు సంబంధించి ఓటర్లకు జారీ చేయాల్సిన నోటీసులు,



వాటి పరిష్కార ప్రక్రియలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు. ఎస్ఐఆర్--2026కు సంబంధించిన అన్ని పనులను 25-10-2026లోపు పూర్తి చేయాలని, చివరి 10 రోజులను చివరి క్షణంలో అవసరమయ్యే సవరణలు, ఇతర ప్రక్రియల కోసం కేటాయించుకోవాలని ఆదేశించారు. ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా అందజేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఫారం-6తో పాటు అవసరమైన డిక్లరేషన్, సంబంధిత పత్రాలను సమర్పించేలా అర్హులైన ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లకు జారీ చేసే నోటీసులను బీఎల్ఓలు మాత్రమే పంపిణీ చేయాలని, బీఎల్ఏలను నోటీసుల పంపిణీ ప్రక్రియలో పాల్గొననివ్వకూడదని స్పష్టం చేశారు. అవసరమైన సందర్భాల్లో బీఎల్ఏలు ఇళ్లనుగుర్తించడంలో సహకరించవచ్చని తెలిపారు. బీఎల్ఏ ద్వారా నోటీసులు పంపిణీ చేసినట్లు గుర్తిస్తే సంబంధిత బీఎల్ఓపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వయోవృద్ధులు,




దివ్యాంగులు, విదేశాల్లో ఉన్న ఓటర్ల తరఫున వారి కుటుంబ సభ్యులు విచారణకు హాజరై సంబంధిత పత్రాలను సమర్పించవచ్చని తెలిపారు. ఈ విషయంపై బీఎల్ఓలు సంబంధిత ఓటర్లకు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సమాచారం అందించాలని సూచించారు. బీఎల్ఓ స్థాయిలో ఐదు రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా సమీక్షించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో నిర్దేశించిన లక్ష్యాలను, నోటీసుల జారీ, విచారణ, దరఖాస్తుల పరిష్కారం వంటి ప్రతి ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.
జిల్లా పౌర సంబంధాల అధికారి, రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది

# నిర్మల్ ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల మేడం పై జరుగుతున్న కుట్రపూరిత,

అసత్య దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం -
కల్లెడ సాయి మాదిగ.ఏంఆర్పిఎస్

**నిర్మల్ జిల్లా అధికార ప్రతినిధి..మహాన్ న్యూస్ తెలుగు దిన పత్రిక** తేదీ:21-09-2026 ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్, నిర్మల్ జిల్లా నిర్మల్ జిల్లా ప్రజలకు నమస్కారం, నిర్మల్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ గా నిజాయితీకి, నిబద్ధతకు, క్రమశిక్షణకు మారుపేరుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జానకి షర్మిల మేడం గారిపై గత కొన్ని రోజులుగా కొందరు స్వార్థపరులు, అవినీతిపరులు కావాలనే సోషల్ మీడియా వేదికగా చేస్తున్న తప్పుడు, నిరాధార, కుట్రపూరిత దుష్ప్రచారాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఒక ఆడబిడ్డగా, ఒక దళిత మహిళా ఐపీఎస్ అధికారిగా రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్న మేడం గారి ఎదుగుదలను ఓర్వలేకనే ఈ కుట్రలు చేస్తున్నారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు, వ్యవస్థపై, నిజాయితీపై జరుగుతున్న దాడిగా భావిస్తున్నాను. ఎస్పీ మేడం గారు బాధ్యతలు చేపట్టిన నాటి నుండి జిల్లాలో వచ్చిన మార్పులు ప్రజలందరికీ తెలుసు: 1. పోలీస్ అక్క కార్యక్రమం: మహిళలు, చిన్నారుల భద్రత కోసం తీసుకువచ్చిన ఈ వినూత్న కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచి, జాతీయ స్థాయిలో స్వర్ణ అవార్డును నిర్మల్ జిల్లాకు తెచ్చిపెట్టింది. 2. అవినీతి రహిత పాలన: జిల్లా పోలీస్ శాఖలో అవినీతిని రూపుమాపి, పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలనను అందిస్తున్నారు. 3. శాంతిభద్రతల పరిరక్షణ: రాజకీయాలకు అతీతంగా, ఎవరెంతటి వారైనా తప్పు చేస్తే కఠినంగా వ్యవహరిస్తూ జిల్లాలో శాంతిభద్రతలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. 4. ప్రజలకు అండగా: ముఖ్యంగా అణగారిన వర్గాలు, గిరిజనులు, మహిళలు, యువతకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, వారి సమస్యలను స్వయంగా విని పరిష్కరిస్తున్నారు. ఇంత మంచి పనులు చేస్తున్న అధికారిపై ఎలాంటి ఆధారాలు, రుజువులు లేకుండా కేవలం వ్యక్తిగత కక్షతో, బదిలీలు, క్రమశిక్షణా చర్యలకు గురైన కొందరు సిబ్బంది, వారికి వత్తాసు పలుకుతున్న కొందరు రాజకీయ నాయకులు ఈ దుష్ప్రచారానికి తెరలేపారు. దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఇంటెలిజెన్స్ వర్గాల నివేదిక కూడా స్పష్టం చేస్తోంది.దజిల్లా పోలీసు అధికారుల సంఘం సైతం ఈ ఫిర్యాదులు పూర్తిగా అవాస్తవమని, ఎస్పీ మేడం గారికి తమ పూర్తి మద్దతు ప్రకటించడం గమనార్హం. నా విజ్ఞప్తి: నిర్మల్ జిల్లా ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు ఈ తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, నిజాయితీగా పనిచేస్తున్న ఎస్పీ మేడం గారికి అండగా నిలవాలని కోరుతున్నాను. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టే వారిపై సైబర్ క్రైం ద్వారా చర్యలు తీసుకోవాలి. డిమాండ్: 1. ఎస్పీ మేడం గారిపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై వెంటనే విచారణ జరిపి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. 2. రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ గారు మేడం గారికి పూర్తి అండగా నిలవాలి. 3. మేడం గారి మనోధైర్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న వారిని గుర్తించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలి. నిర్మల్ జిల్లాకు ఇలాంటి నిజాయితీ గల, సమర్థవంతమైన ఎస్పీ గారు దొరకడం మన అదృష్టం. ఆమెకు మా పూర్తి మద్దతు, అండదండలు ఎల్లప్పుడూ




ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఒకవేళ ఈ దుష్ప్రచారం ఆపకపోతే ప్రజలను, యువతను, ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము ఇట్లు కల్లెడ సాయి మాదిగ ఏంఆర్పిఎస్ నిర్మల్ జిల్లా అధికార ప్రతినిధి. సెల్: 9030351208

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలి....

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు....

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :21-9-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. భైంసా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముధోల్ శాసనసభ్యులు శ్రీ



పవార్ రామారావు పటేల్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. తాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, విద్య, వైద్యం తదితర మౌలిక వసతుల సమస్యలను వివరించి, పరిష్కరించాలని కోరారు.సర్పంచులు ప్రస్తావించిన సమస్యలను ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు సావధానంగా విని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజకీయ పక్షపాతానికి తావులేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని, ప్రతి గ్రామంలో తాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్య, వైద్యం వంటి ప్రాథమిక అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సర్పంచులకు సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు , అధికారులు ఉన్నారు.

# అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం.



మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక.తేది: 21-9-2026. కుబీర్ మండల ప్రతినిధి మచ్చుల మధు. పది సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు తీసుకొచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం ఇప్పటి వరకు పూర్తి చేయకుండా కేవలం పునాదులు, పైకప్పులు వేసి చేతులు దులుపుకుని వదిలేయడం చర్చాంశ నీయంగా మారింది.దీనితో ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూం అందని ద్రాక్షగా మారింది.అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకోసం ప్రత్యేకంగా స్థల సేకరణ చేసి ఎకరానికి దాదాపు 15 నుంచి 20 లక్షల రూపాయలు వెచ్చించి మరీ భూమిని కొనుగోలు చేసి కేవలం పునాదులు,పిల్లర్లతో పై కప్పులు వేసి తీరా నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించకుండా నిర్లక్ష్యం చేయడంతో అర్ధాంతరంగా పనులు ఆగిపోయాయి. దీంతో లబ్ది దారులు తమకు కెటాయించిన ఇళ్ళను ఎప్పుడు నిర్మించి ఇస్తారో నని ఇస్తారో నని ఎదురు చూస్తున్నారు. జుఅస

# బీసీ ఎస్సీ ఎస్టీల నాయకత్వం కోసమే జేఏసీ



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. సామాజికంగా 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలకు రాజకీయ చైతన్యం తీసుకొచ్చి నాయకులుగా తయారు చేయడానికే జేఏసీ ఏర్పడిందని జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న ముదిరాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పోచమ్మ దేవాలయం వద్ద బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ విశారదన్ మహారాజ్ నాయకత్వంలో బీసీ ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు,హక్కులు రాజ్యాధికారం సాధిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు రామగిరి రవీందర్ పాల్గొన్నారు. తాత్కాలిక కమిటీ ఎన్నిక: దిలావర్పూర్ మండల గౌరవ అధ్యక్షులుగా మ్యాడాజీ నారాయణ, మండల కన్వీనర్ గా మాజీ సర్పంచ్ మోర స్వామి, కో కన్వీనర్ గా తూర్పు లక్ష్మణ్, మండల కేంద్ర కన్వీనర్ గా చింతకింది ప్రవీణ్, కమిటీ సభ్యులుగా తోకల మక్కన్న, చెన్నబోయిన రాజేశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# బాపూజీ కోరిన ఉద్యమాన్ని జేఏసీ కొనసాగిస్తుంది



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 21-9-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. కొండా లక్ష్మణ్ బాపూజీ కోరిన సామాజిక తెలంగాణ లక్ష్యంగా డాక్టర్ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఏర్పడిందని జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న అన్నారు. సోమవారం బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆర్డీవో కార్యాలయం ముందు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జెఏసి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఉద్యమం రథయాత్రను, డైరీని ప్రారంభించిన సంఘటనలను వారు స్మరించుకున్నారు. వచ్చే ఎన్నికల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ కోరిన సామాజిక తెలంగాణను డాక్టర్ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో తీసుకొచ్చి 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు రామగిరి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ గొడుగు గంగాధర్ ముదిరాజ్, తలకొక్కుల నరహరి, సారంగాపూర్ మండల జేఏసీ నాయకులు గోవర్ధన్, నరసయ్య పాల్గొన్నారు.కారం సాధిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు రామగిరి రవీందర్ పాల్గొన్నారు. తాత్కాలిక కమిటీ ఎన్నిక: దిలావర్పూర్ మండల గౌరవ అధ్యక్షులుగా మ్యాడాజీ నారాయణ, మండల కన్వీనర్ గా మాజీ సర్పంచ్ మోర స్వామి, కో కన్వీనర్ గా తూర్పు లక్ష్మణ్, మండల కేంద్ర కన్వీనర్ గా చింతకింది ప్రవీణ్, కమిటీ సభ్యులుగా తోకల మక్కన్న, చెన్నబోయిన రాజేశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మైనింగ్ లీజుల ప్రీ-ఆక్షన్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి



మైనింగ్ లీజుల ప్రీ-ఆక్షన్ ప్రక్రియకు సంబంధించి వివిధ శాఖల నుంచి అవసరమైన అనుమతులు, ఎన్ఓసీల జారీ అంశాలపై ప్రీ-ఆక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. సహాయ సంచాలకులు ,గనుల మరియు భూగర్భ శాఖ(వీఱఅవం) మెంబర్-కన్వీనర్గా, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ౧+××జ, అటవీ, పర్యావరణ, భూగర్భ జలాలు, నీటిపారుదల తదితర శాఖల అధికారులు, కందుకూరు ఆర్డీవోతో పాటు కందుకూరు, ఆమనగల్, యాచారం, మంచాల్ మండలాల తహసీల్దార్లు హాజరయ్యారు. మైనింగ్‌కు సంబంధించిన ప్రతిపాదనలను అంశాల వారీగా పరిశీలించి, ఆయా ప్రాంతాల్లో అవసరమైన చీూజలు, శాఖాపరమైన అనుమతులు, భూ వినియోగం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. సంబంధిత శాఖలు తమ పరిధిలోని అంశాలను త్వరితగతిన పరిశీలించి అవసరమైన నివేదికలు, అనుమతుల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. మైనింగ్ లీజుల ప్రీ-ఆక్షన్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.

మహాన్ న్యూస్

# శ్రీ కుబేర బెల్లం చాయ్ స్టాల్ ను ప్రారంభించిన కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ కథలాపూర్ ఎస్సై రవికిరణ్




జగిత్యాల కథలాపూర్ మహాన్ న్యూస్‌కథలాపూర్ మండల కేంద్రంలో నూతనంగా శ్రీ కుబేర బెల్లం చాయ్ స్టాల్ ను కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ గారు కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ గార్లు శ్రీ కుబేర బెల్లం చాయ్ వారి ఆహ్వానం మేరకు విచ్చేసి రిబ్బన్ కటింగ్ చేసి బెల్లం చాయ్ స్టాల్ ను ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు, శ్రీ కుబేర బెల్లం చాయ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు లతోపాటు మంచి లాభాల బాటలో నడవాలని ఈ సందర్భంగా వారు కోరుకుంటున్నట్లుగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కూన అశోక్, ఎండి రజాక్, కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, సీనియర్ నాయకుడు వెలిచాల సత్యనారాయణ,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు న్యావనంది శేఖర్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, భూషణరావుపేట సర్పంచ్ బద్ధం మహేందర్ రెడ్డి, కథలాపూర్ ఉప సర్పంచ్ చెట్పల్లి ప్రసాద్,జగిత్యాల కాంగ్రెస్ కార్యదర్శి ధనుంజయ రెడ్డి, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు కాశవత్రి వంశీ, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గం ఇంచార్జ్ ఆకుల సంతోష్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జవాజి రవి, నాయకులు తలారి మోహన్, ఎండి ముబీన్,లింగారావు, గడ్డం స్వామి రెడ్డి,వాకిటిరాజారెడ్డి, గోపిడి మధు, మామిడిపల్లి లింగారెడ్డి,ప్రతాప్, అంజా గౌడ్,లవన్ కుమార్, ప్రదీప్, ముంజ జలంధర్ గౌడ్, రమేష్ నాయక్, పాత్రికేయ మిత్రులు బెజ్జంకి కరుణాకర్ రావు, బుర్రి గణేష్,శనిగరపు భూమేష్, లతోపాటు ఆయా గ్రామాల ప్రజా నాయకులు మరియు ప్రజలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జై బోలో గణేష్ మహారాజ్ కి జై ????

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి**



**సెప్టెంబర్ 21** ఓ ఈరోజు నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమానికి విచ్చేసి, తమ విలువైన సమయాన్ని కేటాయించి, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అందరి కృషి, సహకారం మరియు భాగస్వామ్యం వల్ల అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా నిర్వహించగలిగాము. ముఖ్యంగా సిద్దిఖీ అన్నగారికి మరియు ప్రదీప్ అన్నగారికి ప్రత్యేక అభినందనలు. అన్న ప్రసాదం పూర్తయిన సమయంలో కూడా అదనంగా 25 కిలోల అన్నం వడ్డించి, భక్తులందరికీ ప్రసాదం అందేలా ఎంతో శ్రమించి, బాధ్యతతో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మీ సేవాభావం నిజంగా అభినందనీయం. ?? సిద్దిఖీ అన్నగారూ, శ్రీ విఘ్నేశ్వరుని చల్లని ఆశీస్సులు మీపై ఎల్లప్పుడూ ఉండాలని, మీరు ఇలాగే సేవా కార్యక్రమాల్లో ముందుండి మీ సహాయ సహకారాలను అందిస్తూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. అలాగే, 54 రకాల ప్రసాదాలను ఎంతో భక్తిశ్రద్ధలతో, ప్రేమతో తయారుచేసి అందించిన ప్రతి ఒక్క మహిళా సభ్యురాలికి ప్రత్యేక ధన్యవాదాలు. మీ అందరి శ్రమ, భక్తి మరియు సహకారం వల్లే ఈ కార్యక్రమం మరింత ప్రత్యేకంగా నిలిచింది. శ్రీ విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలు మీ అందరిపై ఎల్లప్పుడూ ఉండి, మీ కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. గణపతి బప్పా మోరియా! ???? జై బోలో గణేష్ మహారాజ్ కి జై! ?? మీ ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్

## దివ్యాంగుల కోసం న్యాయ అవగాహన కార్యక్రమం

**మహాన్ న్యూస్ లిసంగారెడ్డి ప్రతినిధి**




**సెప్టెంబర్ 21** నారాయణఖేడ్, సంగారెడ్డి జిల్లా: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజు నారాయణఖేడ్‌లోని ×ఖ్రూ భవన్‌లో దివ్యాంగుల కోసం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. సౌజన్య గారు ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగులకు న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సౌజన్య గారు మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు మరియు గౌరవప్రదమైన జీవితం పొందే హక్కు ఉందని తెలిపారు. ముఖ్యంగా దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కల్పించిన చట్టపరమైన రక్షణలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. దివ్యాంగుల హక్కుల చట్టం, 2016లోని ముఖ్యమైన నిబంధనలను వివరిస్తూ విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక భద్రత, ప్రజా ప్రదేశాలు మరియు ప్రభుత్వ సేవలను సమానంగా పొందే హక్కులపై అవగాహన కల్పించారు. దివ్యాంగులు తమకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పెన్షన్, విద్యా సదుపాయాలు, ఉపాధి అవకాశాలు మరియు ఇతర సహాయ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏదైనా న్యాయపరమైన సమస్య ఎదురైనప్పుడు ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎవరూ న్యాయానికి దూరం కాకూడదని, అర్హత కలిగిన వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం మరియు న్యాయ సలహా అందుబాటులో ఉంటాయని తెలిపారు. కుటుంబ వివాదాలు, ఆస్తి సమస్యలు, పెన్షన్ మరియు సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలు, వివక్ష లేదా హక్కుల ఉల్లంఘన వంటి సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత అధికారులను లేదా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. సమస్యలను పరస్పర చర్చలు, మధ్యవర్తిత్వం మరియు చట్టబద్ధమైన మార్గాల ద్వారా పరిష్కరించుకునే అవకాశాల గురించి కూడా వివరించారు. దివ్యాంగుల పట్ల సమాజంలో సానుకూల దృక్పథం పెంపొందించాల్సిన అవసరం ఉందని, వారిని సమాజంలోని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి ప్రభుత్వ శాఖలు మరియు సమాజం సమిష్టిగా కృషి చేయాలని సౌజన్య గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ జణూరా శ్రీమతి సుజాత గారు, నారాయణఖేడ్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మారుతి రెడ్డి గారు, దివ్యాంగుల సంఘం అధ్యక్షులు శ్రీ బస్వరాజ్ గారు మరియు పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగులు తమ సమస్యలు మరియు సందేహాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

## తానూరు లో పిడుగు పాటుకు దెబ్బతిన్న ఇల్లు

**నిర్మల్ జిల్లా, మహాన్ న్యూస్, శ్రీనివాస్, ముధోల్ నియోజకవర్గం సెప్టెంబర్ 21**



నిర్మల్ జిల్లా తానూరు మండలం తానూరులో నిన్న (ఆదివారం)పిడుగులతో కురిసిన భారీ వర్షానికి ఒకరి ఇళ్లు దెబ్బ తినడం జరిగింది. తానూరులోని సాయినగర్ కాలనిలో మల్లన్న గుడి దగ్గర ఒకరి ఇంటి పైన ఒక పక్క భాగం పిడుగు పాటుకు గోడ కూలిపోవడం జరిగింది. సాయంత్రం సమయంలో భారీ వర్షానికి పిడుగు పడటంతో ఇంట్లో ఉన్న వస్తువులు టీవీ, ఫ్రీజ్ పిడుగు పాటుకు దెబ్బతిన్నాయి. ఇంటి లోపల ఉన్న వారు భయందోళనకు గురి కావడం జరిగింది అని తెలిపారు

## జాతీయ కరాటే బరిలో దుబ్బాక దుమ్మురేపింది!

**పతకాల వేటలో అదరగొట్టిన దుబ్బాక విద్యార్థులు**

**--- 7 గోల్డ్ మెడల్స్‌తో ఘన విజయం**



**మహాన్ న్యూస్,దుబ్బాక: సెప్టెంబర్ 21:** జాతీయస్థాయి కరాటే పోటీల్లో సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. హైదరాబాద్‌లోని కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆదివారం నాకయమా షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్విటేషన్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో దుబ్బాక విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి సుమారు 2,000 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ ప్రతిష్ఠాత్మక జాతీయస్థాయి పోటీల్లో దుబ్బాక పట్టణానికి చెందిన 7 మంది విద్యార్థులు 7 గోల్డ్ మెడల్స్ సాధించి ఘన విజయం నమోదు చేశారు. దుబ్బాక విద్యార్థుల స్వర్ణ ప్రదర్శన దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. దిశా స్కూల్‌కు చెందిన ఆరావ్, మాస్టర్ మైండ్ స్కూల్‌కు చెందిన సర్వజ్ఞ, ప్రణవి, రిషి అఖిల్, సరస్వతి గ్లోబల్ స్కూల్‌కు చెందిన రిస్విత, శిల్పిత, ఋషి విద్యాలయానికి చెందిన శ్రియన్స్ తమ ప్రతిభతో ప్రత్యర్థులను అధిగమించి గోల్డ్ మెడల్స్ సాధించారు. విద్యార్థుల విజయానికి అకాడమీ శిక్షణే బలం విద్యార్థులకు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దారుఢ్యం, ఏకాగ్రత, పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించేలా నిరంతరం కరాటే శిక్షణ అందిస్తున్న యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు, కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో శిక్షణ పొందితే గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సైతం జాతీయస్థాయిలో తమ ప్రతిభను నిరూపించగలరని అన్నారు. దుబ్బాక విద్యార్థులు సాధించిన ఈ విజయం మరింత మంది పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచడంతో పాటు, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్‌లో రాణించేందుకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్‌కు ప్రత్యేక సత్కారం ఈ సందర్భంగా నాకయమా షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్‌ను ఛాంపియన్‌షిప్ కప్‌తో పాటు మాస్టర్ మెమోటోతో ప్రత్యేకంగా సత్కరించారు. జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన దుబ్బాక విద్యార్థులను కూడా అభినందించి వారి ప్రతిభను ప్రశంసించారు. అలాగే విద్యార్థుల ఘన విజయంపై ఆర్‌ఎస్‌ఎస్‌కాయ్ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ నగేష్, జనరల్ సెక్రటరీ నవీన్ కుమార్, సురేందర్ సుబ్బు, నాగేంద్ర తదితరులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్‌ను, పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. జాతీయస్థాయిలో దుబ్బాక విద్యార్థులు సాధించిన ఈ ఘన విజయం పట్టణానికి, తల్లిదండ్రులకు, పాఠశాలలకు మరియు కరాటే అకాడమీకి గర్వకారణంగా నిలిచింది.

## అన్న ప్రసాద కార్యక్రమం విజయవంతం

**సహకరించిన ప్రతి ఒక్కరికీ ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ కృతజ్ఞతలు**

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి**



**సెప్టెంబర్ 21** సంగారెడ్డి: ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కార్యక్రమానికి హాజరై తమ విలువైన సమయాన్ని కేటాయించి సహకరించిన ప్రతి ఒక్కరికీ అసోసియేషన్ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధిఖీ అన్న, ప్రదీప్ అన్న అందించిన సేవలను ప్రత్యేకంగా అభినందించారు. అన్న ప్రసాదం పూర్తయిన సమయంలోనూ అదనంగా 25 కిలోల అన్నం వడ్డించి భక్తులందరికీ ప్రసాదం అందేలా కృషి చేసిన వారి సేవాభావాన్ని కొనియాడారు. అలాగే 54 రకాల ప్రసాదాలను భక్తిశ్రద్ధలతో తయారుచేసి అందించిన మహిళా సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి శ్రమ, భక్తి, సహకారంతో కార్యక్రమం మరింత ప్రత్యేకంగా నిలిచిందన్నారు. శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## సీనియర్ సిటిజన్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అల్పాహార వితరణ వినాయక నవరాత్రుల సందర్భంగా.



**మహా న్ న్యూస్ మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్ సెప్టెంబర్ 21.** సోమవారం రోజున లెనిన్ నగర్ లో కష్టజీవి, ఆత్మ అభిమాని, అన్నా అని పిలువగా మాతృ, పితృ సహోదయ, స్నేహ బాంధవుడుగా జనతా ప్రజలతో మమేకమై జాలి కడవలాగా అందరి హృదయాలలో ఉన్న భాస్కర్ రెడ్డి పారిజాతం గారు ఈరోజు సాయంత్రం అల్పాహారము వితరణ చేశారు వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా. ఈ కార్యక్రమంలో లెనిన్ నగర్ మాజీ ప్రెసిడెంట్ తారా సింగ్, కిరాణా షాప్ ప్రభు సాయి, ఆంజనేయులు నీరజ్ సదానందం మధు శ్రీనివాస్ వెంకట్ రెడ్డి, అల్పాహారం అందుకున్న వివిధ బస్తీల జనతా ప్రజలు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి వావిలాల నర్సింలు కి డీజెఫ్ ఆహ్వానం

**దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే డీజెఎఫ్ ధ్యేయం**

**జర్నలిస్టులకు సంక్షేమ సదుపాయాలు కల్పించాలి**

**రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి ముక్కగల్ల యాదన్న**

**ఎం నవీన్ మహా న్యూస్ ప్రతినిధి. 9966132767**



హత్నూర, సెప్టెంబర్ 21: అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న దళిత జర్నలిస్టుల ఫోరం (డీజెఎఫ్) 11వ రాష్ట్ర మహాసభలకు హత్నూర మాజీ ఎంపీపీ వావిలాల నర్సింలును డీజెఎఫ్ జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న, జిల్లా సలహాదారు కిషన్ రావు సోమవారం ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముక్కగల్ల యాదన్న మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులను ఏకతాటిపైకి తీసుకువచ్చి పోరాడటమే డీజెఎఫ్ ధ్యేయమని తెలిపారు. దళిత జర్నలిస్టుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, అర్హులైన వారికి ఉచిత బస్, రైలు పాసులు, నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు. దళిత జర్నలిస్టులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించడంతో పాటు, అకాల మరణం చెందిన వారికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని యాదన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పరమేషుల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.డ్డి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తన తమ్ముడు చంద్రశేఖర్ రెడ్డిపై నమ్మకంతో డీసీసీ అధ్యక్షుడిగా నియమించిన ఏఐసీసీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చంద్రశేఖర్ రెడ్డి ఎంపికకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ, జగ్గారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

## భక్తిశ్రద్ధలతో 8వ రోజుకు చేరిన శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు



**మహాన్ న్యూస్,దుబ్బాక, సెప్టెంబర్ 21:** కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య 8వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సవాలకు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కత్తి కార్తిక గౌడ్ అక్కగారి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సీతారాంపల్లి గ్రామానికి చెందిన భజన సంగం సభ్యులు భక్తి గీతాలు ఆలపిస్తూ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ భక్తుల కోసం నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కత్తి కార్తిక గౌడ్ స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు.నవరాత్రి ఉత్సవాలకు రోజురోజుకూ భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతూ తీర్థప్రసాదాలు స్వీకరిస్తుండటం ఆనందంగా ఉందని అక్కగారు తెలిపారు.

## గణనాధుని ఊరేగింపు కార్యక్రమం లో పాల్గోని గణనాధుని కి ప్రత్యేక పూజలు చేసిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు...



నందిగామ మండలం లింగాలపాడు గ్రామం లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి హరిబాబు గారు, గ్రామస్థులు, భక్తులు ఏర్పాటుచేసిన వినాయక మండపంలో గత వారం రోజులగా విశేష పూజలందుకొన్న విగ్నేశ్వర స్వామివారి ప్రతిమను గ్రామ ప్రజలు, భక్తులు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో ఊరేగింపు,నిమర్జన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు ముఖ్యాతిధిగా పాల్గోని గణపతి కి పూజలు నిర్వహించి ఊరేగింపు ను ప్రారంభించారు. అనంతరం భక్తులకు, గ్రామస్థులకు,పార్టీ నాయకులకు ధన్యవాధాలు తెలిపారు. ఆ విగ్నేశ్వరుని యొక్క కృపాకటాక్షలు అందరికీ ఉండాలని ఆయన ప్రార్థించారు.

మహాన్ న్యూస్

# టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి,నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి

**మహాన్ న్యూ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 21**
చంద్రశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్ రామ్ మందిర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డిని జగ్గారెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. నిర్మలా జగ్గారెడ్డి డీసీసీ అధ్యక్షురాలిగా ఏడు సంవత్సరాలకు పైగా సుదీర్ఘకాలం పనిచేశారని తెలిపారు. ఆమె హయాంలో జిల్లా కేంద్రంలో ఏ విధంగా పార్టీ కార్యక్రమాలను నిర్వహించామో, అంతకంటే ఎక్కువగా చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. చంద్రశేఖర్ రెడ్డికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని జగ్గారెడ్డి సూచించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు: చంద్రశేఖర్ రెడ్డి నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తనను డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేయడంలో సహకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. నిర్మలా జగ్గారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, ఆమె మాదిరిగానే అందరితో సమన్వయం చేసుకుంటూ పార్టీ కోసం పనిచేస్తానని చెప్పారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అధిష్టానానికి కృతజ్ఞతలు: ఎమ్మెల్యే సంజీవరెడ్డి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తన తమ్ముడు చంద్రశేఖర్ రెడ్డిపై



నమ్మకంతో డీసీసీ అధ్యక్షుడిగా నియమించిన ఏఐసీసీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చంద్రశేఖర్ రెడ్డి ఎంపికకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ, జగ్గారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

# పర్యటనల వల్ల ఆర్థిక సంబంధాలకు రాజకీయ ఊతం

భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం గురించి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కీలక ప్రకటన చేశారు. ఈ ఒప్పందం అక్టోబర్ 20 నుంచి (దసరా పండుగ రోజున) అమల్లోకి రానుందని వెల్లడించారు. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే న్యూజిలాండ్‌కు ఎగుమతి చేసే భారతీయ వస్తువులపై ఎలాంటి టారిఫ్‌లు ఉండవని స్పష్టం చేశారు. 100 శాతం సుంకం వెసులుబాటు లభిస్తుందని పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో గోయల్ ఈ విషయాన్ని ప్రకటించారు.

'భారత్- న్యూజిలాండ్ ద్వైపాక్షిక ఆర్థిక భాగస్వామ్యంలో మరో కీలక మైలురాయిని ముందుకు తీసుకెళ్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. అదే భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలులోకి రావడం. ఈ ఒప్పందం 2026 అక్టోబర్ 20న అంటే దసరా పండగ శుభ సందర్భంలో అమల్లోకి వస్తుంది. బలమైన, మరింత ఉన్నత లక్ష్యాలతో కూడిన ఆర్థిక భాగస్వామ్యాన్ని నిర్మించడంలో భారత్, న్యూజిలాండ్ దేశాలకు ఉన్న ఉమ్మడి నిబద్ధతను ఈ పరిణామం ప్రతిబింబిస్తుంది. చర్చల సమయంలో న్యూజిలాండ్ వాణిజ్య మంత్రి మెక్‌క్లే గొప్ప సహకారాన్ని అందించారు. అలాగే న్యాయమైన, సమానమైన, సమతుల్యమైన ఒప్పందం కోసం కృషి చేసిన భారత్, న్యూజిలాండ్ చర్చల బృందాలకు అభినందనలు' అని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.

ఈ ఏడాది జులైలో న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ భారత్‌లో పర్యటించడం, ప్రధాని నరేంద్ర మోదీ న్యూజిలాండ్‌ను సందర్శించడం వల్ల ఇరు దేశాల ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలకు బలమైన రాజకీయ ఊతం లభించిందని



పీయూష్ గోయల్ అభిప్రాయపడ్డారు. ఈ పర్యటనలు భారత్, న్యూజిలాండ్‌ల ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయని తెలిపారు. అలాగే ఎఫ్‌టీఏని త్వరగా అమలు చేయాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పాయని పేర్కొన్నారు. వ్యూహాత్మక భాగస్వామ్యం, 2030 రోడ్‌మ్యాప్ సహా ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలనే భారత్, న్యూజిలాండ్‌లు ఉమ్మడి లక్ష్యంతో ఉన్నాయని అన్నారు. భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలులోకి రావడం ద్వారా ఈ లక్ష్యాలు వాస్తవ ఆర్థిక ఫలితాలుగా మారుతాయని వివరించారు.

**ఇరుదేశాల ఎఫ్‌టీఏపై న్యూజిలాండ్ ప్రధాని హర్షం**

మరోవైపు భారత్, న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఖీూ) ఖరారైందని న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సర్ సోమవారం ప్రకటించారు. సెప్టెంబరు ప్రారంభంలో పార్లమెంట్ ఆమోదం తెలపడంతో ఈ డీల్ అక్టోబర్‌లో అమల్లోకి రానుందని స్పష్టం చేశారు. ఈ ఒప్పందం ఎగుమతిదారులకు మరిన్ని అవకాశాలను సృష్టిస్తుందని, వ్యాపార వృద్ధికి తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే న్యూజిలాండ్‌లో మరిన్ని ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందని, వ్యాపారులకు అధిక ఆదాయాలను అందిస్తుందని అన్నారు.

'దాదాపు మూడేళ్ల క్రితం ఎన్నికల్లో గెలిస్తే మా మొదటి పదవీకాలంలోనే భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఖీూ) కుదుర్చుకుంటానని నేను హామీ ఇచ్చాను. నేడు ఆ ఒప్పందాన్ని ఖరారు చేశాం. ఈ డీల్ వచ్చే నెల (అక్టోబరు)లో అమల్లోకి రానుంది. ఈ ఎఫ్‌టీఏ వల్ల ఎన్ని వ్యాపారాలు వృద్ధి చెందుతాయో, అలాగే ఆ వ్యాపారాలకు, అందులో పనిచేసే వారికి, మొత్తం దేశానికి కలిగే ప్రయోజనాల గురించి ఆలోచించడం ఎంతో ఉత్సాహాన్నిస్తుంది. దీనివల్ల ఎగుమతిదారులకు మరిన్ని అవకాశాలు, వ్యాపారాలకు బలమైన వృద్ధి లభిస్తుంది' అని క్రిస్టోఫర్ లక్సన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు.

**'కెనడాతో తదుపరి చర్చలు అక్టోబరు 5న'**

మరోవైపు, కెనడాతో సంబంధాల గురించి పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (జజుూూ) కోసం చర్చలను వేగవంతం చేయడానికి భారత్, కెనడాలు అంగీకరించాయని వెల్లడించారు. తదుపరి విడత చర్చలు అక్టోబర్ 5న ప్రారంభం కానున్నాయని తెలిపారు. రాబోయే 90 రోజులు ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలలో ఒక నిర్ణయాత్మక కాలం కాగలదని పేర్కొన్నారు. శుక్రవారం ముంబయిలో కెనడా వాణిజ్య శాఖ మంత్రి మనిందర్ సిద్ధూతో కలిసి ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంపై నాలుగో విడత చర్చలను పూర్తి చేసినట్లు చెప్పారు. చర్చలు ఫలప్రదంగా సాగాయని పేర్కొన్న గోయల్, చర్చల వేగాన్ని పెంచాలని ఇరు దేశాలు నిర్ణయించుకున్నాయని అన్నారు.

# సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు షాక్

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు షాక్ ఇచ్చింది. 1983లో భారత పౌరసత్వం పొందేందుకు మూడేళ్ల ముందే సోనియా గాంధీ పేరును ఓటర్ల జాబితాలో చేర్చారన్న ఆరోపణపై విచారణకు నిరాకరిస్తూ గతంలో మేజిస్ట్రేట్ ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలైన రివిజన్ పిటిషన్‌ను అనుమతించింది. ఈ పిటిషన్?ను తిరిగి విచారణ చేపట్టాలంటూ ఢిల్లీ కోర్టు సోమవారం ఆదేశించింది. మేజిస్ట్రేట్ ఉత్తర్వును సరైన వివరణ లేనిదిగా పేర్కొంటూ ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే దానిని కొట్టివేశారు. రౌస్ అవెన్యూ కోర్టుల సెంట్రల్ ఢిల్లీ కోర్ట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అడ్వకేట్ వికాస్ త్రిపాఠి ఈ పిటిషన్?ను దాఖలు చేశారు.

"భారతీయ నాగరిక్ సురక్షా సంహితలోని సెక్షన్ 175(3)ను పాటించకపోవడం, ముఖ్యంగా సంబంధిత పోలీస్ అధికారి వాదనలు వినకపోవడం, సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి స్టేటస్ రిపోర్ట్ తెప్పించకపోవడం వంటి కారణాల వల్ల సదరు ఉత్తర్వులో చట్టపరంగా స్పష్టమైన లోపం ఉంది. చట్టం ప్రకారం ఉన్న రెండు మార్గాలను అంటే ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించడం లేదా ప్రత్యామ్నాయంగా బీఎన్ఎస్ఎస్ కింద విచారణ జరపడం వంటి అంశాలను మేజిస్ట్రేట్ పరిగణనలోకి తీసుకోనందున ఆ ఉత్తర్వులో ఎటువంటి వివరణా లేదని స్పష్టమవుతోంది." అని న్యాయమూర్తి అన్నారు.

**'ఆ చట్టపరమైన ప్రత్యామ్నాయాలను మెజిస్ట్రేట్ పరిశీలించలేదు'**



ఫిర్యాదులో గుర్తించదగిన నేరం జరిగినట్లు వెల్లడైందా లేదా అనే ప్రధాన అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండానే మేజిస్ట్రేట్ పౌరసత్వం అనే అంశం వైపు మళ్లారని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించడం లేదా దీచీూ కింద ప్రొసీడింగ్స్ నిర్వహించడం అనే చట్టపరమైన ప్రత్యామ్నాయాలను మెజిస్ట్రేట్ పరిశీలించలేదని కోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే తాజా వాదనలు విన్న న్యాయస్థానం కారణాలతో కూడిన ఉత్తర్వు జారీ చేయాలని మేజిస్ట్రేట్‌కు తిరిగి పంపింది. ఈ కేసు తదుపరి విచారణ కోసం సెప్టెంబర్ 29కి వాయిదా వేశారు. ఈ తీర్పును ఢిల్లీ కోర్టు తాజాగా పక్కనబెట్టడంతో దర్యాప్తునకు మార్గం సుగమం అయ్యింది.

**అసలు ఈ కేసు ఏంటంటే?**

కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 1983లో భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే 1980లో ఓటర్‌గా రిజిస్టర్ చేసుకున్నారని ఆరోపిస్తూ ఢిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ మేరకు ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఆ వ్యవహారంలో ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్? కోరారు. 1983లో సోనియాకు భారత పౌరసత్వం వచ్చింది. 1980 నాటి ఓటర్ జాబితా అంటూ గతంలో బీజేపీ నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు సోనియా పేరును చేర్చారని అందులో పేర్కొన్నారు. అప్పటికీ ఆమె ఇంకా ఇటలీ పౌరసత్వం కలిగి ఉన్నారని చెప్పారు. అయితే దానిపై విమర్శలు రావడంతో 1982లో ఓటర్ జాబితా నుంచి ఆమె పేరు తొలగించారని, 1983లో మళ్లీ కనిపించిందని రాసుకొచ్చారు. అప్పుడు కూడా పౌరసత్వం రావడానికన్నా ముందే మళ్లీ జాబితాలోకి పేరు వచ్చి చేరిందని ఆరోపించారు. రాజీవ్‌ను వివాహమాడిన తర్వాత పౌరసత్వం రావడానికి 15 ఏళ్లు ఎందుకు పట్టిందని ఇక్కడ ప్రశ్నించడం లేదు. ముందే ఓటర్ జాబితాలో ఆమె పేరు కనిపించడం ఎన్నికల ప్రక్రియ దుర్వినియోగం కాకపోతే ఇంకేంటి?" అని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే దాఖలైన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి



పత్రికల్లో ప్రచురితమయ్యే సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని, ప్రజావాణి ద్వారా అందే ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, విజ్ఞప్తుల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలను చేపట్టాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని సమస్యలకు సంబంధించి వార్తాపత్రికలు, ఇతర మాధ్యమాల్లో ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై అధికారులు తక్షణమే స్పందించాలని కలెక్టర్ ఆదేశించారు. పత్రికల్లో ప్రచురితమైన సమస్యలను కేవలం వార్తలుగా కాకుండా ప్రజల సమస్యలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలుగా పరిగణించి, వాటి వాస్తవ పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. విద్య, వైద్యం, గృహ నిర్మాణ శాఖలపై ప్రత్యేక దృష్టి జిల్లాలో విద్య, వైద్య, గృహ నిర్మాణ తదితర శాఖలకు సంబంధించిన పలు సమస్యలు ప్రజల దృష్టికి వస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలకు కారణాలను గుర్తించి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలు, విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని, మందులు, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్యం, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. గృహ నిర్మాణానికి సంబంధించిన సమస్యలు, లబ్ధిదారులకు ఎదురవుతున్న ఇబ్బందులు, గృహ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి వ్యవస్థీకృత కార్యాచరణ ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారి పరిశీలించి, దాని పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకొని, బాధ్యతను నిర్ణయించుకుని, నిర్ణీత గడువులో పరిష్కరించే విధంగా వ్యవస్థీకృతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఒకే సమస్య పదేపదే ప్రజావాణిలో రావడం లేదా పత్రికల్లో ప్రతికూల వార్తగా ప్రచురితం కావడం జరగకుండా అధికారులు ముందస్తుగా సమస్యలను గుర్తించి పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా అందేలా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా పౌర సంబంధాల అధికారి గారిచే జారీ చేయనైనది

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ అవగాహన కార్యక్రమం

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 21**
నారాయణఖేడ్, సంగారెడ్డి జిల్లా: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజు నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. సౌజన్య గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు వివిధ చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సౌజన్య గారు మాట్లాడుతూ విద్యార్థులు తమ హక్కులు, బాధ్యతలు మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా భారత రాజ్యాంగం, ప్రాథమిక హక్కులు, బాలల హక్కులు, మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు రోడ్డు భద్రత వంటి అంశాలపై వివరించారు. విద్యార్థులు సోషల్ మీడియా మరియు ఇంటర్నెట్‌ను బాధ్యతాయుతంగా ఉపయోగించాలని, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, పాస్‌వర్డ్‌లు మరియు బ్యాంకింగ్ సమాచారాన్ని పంచుకోకూడదని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. అలాగే, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ మరియు ఇతర సామాజిక సమస్యలను అరికట్టడంలో విద్యార్థులు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని తెలిపారు. అవసరమైన వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం మరియు న్యాయ సలహా అందుబాటులో ఉంటుందని వివరించారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎవరూ న్యాయ సేవలకు దూరం కాకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గారు, నారాయణఖేడ్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మారుతి రెడ్డి గారు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ సందేహాలను అడిగి న్యాయపరమైన అంశాలపై అవగాహన పొందారు.






EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551